క్లుప్తంగా

సాయినాథుడికి ప్రత్యేక పూజలు

నాగాయలంక: స్థానిక సాయి మందిరంలో గురువారం సాయినాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. గురు మౌఢ్య ప్రారంభం, సంకటహర చతుర్థి పురస్కరించుకుని స్థానిక సాయిబాబా మందిరంలో పలువురు దాతలు అన్నదానం చేశారు. ఆలయ అర్చకుడు పెద్దాడ శ్రీనివాస శాస్త్రి నేతృత్వంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. మధ్యాహ్న హారతి అనంతరం సింహాద్రి శేషారావు దంపతులు తదితర దాతల ఆర్థిక సౌజన్యంతో 150 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు వర్రే సుమన్ పర్యవేక్షించారు.

4న సదరం స్లాట్ బుకింగ్స్

నాగాయలంక: దివ్యాంగుల సర్టిఫికెట్లు జారీకి సంబంధించి సదరం స్లాట్ బుకింగ్స్ ఏప్రిల్ 4వ తేదీ నుంచి ఓపెన్ కానుండటంతో సంబంధిత లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చతుర్వేదుల శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి ముందస్తు సదరం స్లాట్ల బుకింగ్ కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీఓ సూచించారు.

వృద్ధులు, దివ్యాంగులకు దుస్తుల పంపిణీ



నాగాయలంక: స్థానిక శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో నిత్యాన్నదాన కమిటీ ఆధ్వర్యంలో దాతల ఆర్థిక సౌజన్యంతో గురువారం 50 మంది నిరుపేద వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిట్టా శివ నాగేశ్వరరావు, రాజరాజేశ్వరి దంపతుల సౌజన్యంతో వారి కుమారుడు సాయి అభినయ్, భార్గవి ఇద్దరి పుట్టినరోజు పురస్కరించుకుని వీటిని అందజేశారు. అనంతరం అన్నదానం జరిగింది. కార్యక్రమ సంధానకర్తలు పొన్నపల్లి చిన్నా, పొన్నపల్లి లంకమ్మ, దాత బంధువులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడమే లక్ష్యం



పెదప్రోలు(మోపిదేవి): రైతులను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పీఏసీఎస్ చైర్పర్సన్ ఆది రాంబాబు అన్నారు. పెదప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ సర్వసభ్య సమావేశం గురువారం చైర్పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. సొసైటీ సెక్రటరీ ఎం.నాగమణి మాట్లాడుతూ సొసైటీలో 260 మంది రైతులు ఉన్నారని, వీరిలో 2021–22 ఆర్థిక సంవత్సరంలో క్రాప్ రుణాలు పొందిన 115 మంది రైతులకు మూడు శాతం రిబేట్ రూపంలో రూ. 1,87,288 వచ్చినట్లు తెలిపారు. సొసైటీలో ధాన్యం, ఎరువులు అందుబాటులో ఉన్నాయని, మొత్తంగా రూ. 8 కోట్ల టర్నోవర్ వ్యాపారం ఉందని వివరించారు. అనంతరం రిబేట్ పొందిన రైతులకు నగదు అందజేశారు. పీఏసీఎస్ పర్సన్‌లు కొల్లూరి రాజు, కందుల నాగభూషణం పలువురు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జెడ్పీ హైస్కూల్ వార్షికోత్సవం



ఘంటసాల: గోగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 73వ వార్షికోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు ఆధ్వర్యాన పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు విద్యా, క్రీడా విషయక ప్రతిభను గుర్తిస్తూ బహుమతులు అందించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఉపాధ్యాయులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వాకర్స్ మద్దతు కోరిన వికాస్



చల్లపల్లి: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ బాబు వాకర్స్ మద్దతు కోరారు. గురువారం ఉదయం స్థానిక ఎస్ఆర్‌వై ఎస్పీ హైస్కూల్ వాకర్స్‌ను వికాస్ బాబు కలిశారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబును గెలిపించాలని కోరారు.

అభివృద్ధి పథంలో..



రాంజీ ఉన్నత పాఠశాల



సర్కిల్‌పేటలో నిర్మించిన సిమెంటు రోడ్డు



దేవునితోటలోని యానాదుల కాలనీలో మరమ్మతుల అనంతరం గృహాలు

- 22వ డివిజన్‌లో రూ. 1.12 కోట్లతో పనులు
- ప్రజలకు రూ. 9.50 కోట్ల డీబీటీ, 10.51 కోట్ల నాన్ డీబీటీ
- నాడు – నేడులో రాంజీ హైస్కూల్ అభివృద్ధి
- దేవుని తోట యానాదుల కాలనీలో రూ. 26 లక్షలతో 55 గృహాలకు మరమ్మతులు

మచిలీపట్నంటౌన్: నగరంలోని 22వ డివిజన్ అభివృద్ధి పథంలో పయనిస్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో 22వ డివిజన్‌లో వసతులు సమకూరాయి. ఎస్సీ, బీసీ వర్గాల ప్రజలు ఎక్కువగా నివసించే ఈ డివిజన్.. ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) చొరవతో అభివృద్ధి జరిగింది. ఈ ప్రాంతంలో సుమారు 3,500 మందికిపై ప్రజలు నివసిస్తున్నారు. డివిజన్‌లో ముస్తాఖాన్‌పేట, సర్కిల్ పేట, దేవుని తోట ప్రధాన ప్రాంతాలు. ఇక్కడ సిమెంటు రోడ్లు, పక్కా డ్రెయిన్లు నిర్మించారు. రాంజీ ఉన్నత పాఠశాల నాడు – నేడులో కొత్త రూపును సంతరించుకుంది. దేవుని తోటలోని యానాదుల కాలనీలో గృహాలకు మరమ్మతులు చేశారు.

కొత్త రూపు

డివిజన్‌లోని ముస్తాఖాన్‌పేటలో రూ. 24 లక్షలతో ఎనిమిది పక్కా డ్రెయిన్లను అభివృద్ధి చేశారు. రూ. 10 లక్షలతో రెండు సిమెంటు రోడ్లు వేశారు. సర్కిల్‌పేటలో రూ. 4 లక్షలతో మూడు డ్రెయిన్లు, చిట్టిబొంబాయిలో రూ. 6 లక్షలతో కల్వర్టులు వంటి పనులు చేశారు. రాంజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ. 36 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేయడంతో పాఠశాల కొత్తరూపను సంతరించుకుంది. భవన మరమ్మతులు, రంగులు, బ్యూటిఫికేషన్ పనులు, సైకిల్ స్టాండ్, ఆర్వో ప్లాంట్, తరగతుల్లో బెంచ్‌లు, గ్రిల్స్ తదితర పనులు నిర్వహించారు. మళ్లీ మరమ్మతులు చేసుకునేందుకు రూ. 2.10 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు చేయాల్సి ఉంది.

సంక్షేమ పథకాలతో లబ్ధి

డివిజన్‌లోని ప్రజలకు 25 ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) సంక్షేమ పథకాలతో రూ. 9.50 కోట్ల మేర లబ్ధి చేకూరింది. పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) ద్వారా రూ. 10.51 కోట్ల మేర లబ్ధి చేకూరింది. మొత్తం రూ. 20.01 కోట్ల మేర డివిజన్ ప్రజలకు మేలు జరిగింది.

యానాదుల ఇళ్లకు మరమ్మతులు

డివిజన్‌లోని దేవునితోటలో ఉన్న యానాదుల కాలనీలో దశాబ్దాల క్రితం నిర్మించిన ఇళ్లు శిథిలమయ్యాయి. ఇళ్ల శ్లాబులు, గోడలు దెబ్బతిని వారు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే పేర్ని నాని గిరిజన సంక్షేమశాఖ ద్వారా రూ. 26 లక్షలు మంజూరు చేయించగా 55 గృహాలకు మరమ్మతులు చేవారు. దీంతో ఆ కాలనీ వాసుల సమస్య పరిష్కారమైంది.

ఇబ్బందులు తొలగాయి



ఇంటి శ్లాబు వర్షానికి నాని పెచ్చులూడేవి. గోడలు శిథిలమయ్యాయి. ఇది గమనించి ఎమ్మెల్యే పేర్ని నాని.. రూ. 41 వేలతో నా గృహానికి మరమ్మతులు చేయించారు. దీన్ని కొత్తగా అభివృద్ధి చేయటంతో ఆనందంగా జీవిస్తున్నాం.

–పొన్నూరి శేషయ్య, దేవునితోట

డివిజన్ అభివృద్ధి



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో 22వ డివిజన్ అభివృద్ధి చెందింది. డివిజన్‌లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే పేర్ని నానికి విన్నవించడంతో ఆయన సీఎం జగన్‌కు సమస్యను వివరించి నిధులు సమీకరించి అభివృద్ధికి సహకరించారు. డివిజన్‌లో దాదాపు అన్ని రోడ్లు సిమెంటు రోడ్లుగా అభివృద్ధి చేశాం. పక్కా డ్రెయిన్లు నిర్మించాం.

– ఏకశిరి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్

అన్ని వేళలా అందుబాటులో ఉంటా

పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ బందరు అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 39, 40 డివిజన్లలో టీడీపీకి చెందిన 50 కుటుంబాల వారు ఆ ప్రాంతానికి చెందిన కట్టా రాజా ఆధ్వర్యంలో గురువారం రాత్రి వైఎస్సార్ సీపీ లో చేరారు. వీరందరికీ పేర్ని కిట్టు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరిన అందరికీ తోడుగా ఉంటానన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందించడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, మాజీ డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు, 39వ డివిజన్ కార్పొరేటర్ గోపిశెట్టి సతీష్, 40వ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గోళ్ల పాండురంగారావు, మాజీ కౌన్సిలర్లు చిటికిన నాగేశ్వరరావు, శీలం బాబ్జి, మాజీ సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పేర్ని కిట్టు

తాగునీటి సరఫరాపై శ్రద్ధ చూపండి

పెడన: పట్టణంలో తాగునీటి సరఫరాపై శ్రద్ధ చూపాలని, ఎప్పుడు ఏ ప్రాంతానికి నీరు వదిలిపెట్టాలనే దానిపై నివేదిక ఇస్తే మూడు రోజులకొకసారి నీటిని సరఫరా చేద్దామని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య అన్నారు. ఆయన మున్సిపల్ ఏఈ సీతారామాంజనేయులతో కలిసి గురువారం వార్డు ఏమినిటీలతో తాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణాన్ని రెండు లేక మూడు జోన్లుగా చేసి నీటి సరఫరా చేస్తే ఎలా ఉంటుందనే దానిపై చర్చించారు. జోన్లపై త్వరితగతిన నివేదిక ఇస్తే ఆ ప్రకారం ఒక జోన్‌కు ఉదయం సమయంలోను, మరో జోన్‌కు సాయంత్రం వేళ తాగునీటి సరఫరా చేస్తే పరిస్థితులు ఎలా ఉంటాయనే దానిపై కసరత్తు చేయాలని సూచించారు. తరకటూరు సమ్మర్ స్టోరేజ్ నుంచి నీటి సరఫరా అంతంత మాత్రంగా ఉన్న నేపథ్యంలో మీరు అందించే నివేదిక ప్రకారం తాగునీటి సరఫరాపై స్పష్టత ఇద్దామని చెప్పారు.

ఇఫ్తార్ విందు



మచిలీపట్నంటౌన్: నగరంలోని చేపల మార్కెట్ సమీపంలో ఉన్న మసీదులో గురువారం రాత్రి జరిగిన ఇఫ్తార్‌లో వైఎస్సార్ సీపీ బందరు అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొన్నారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరో మూడు రోజులే..

- పన్ను రాయితీ అవకాశం
- 28 రోజుల్లో రూ. 1.83 కోట్ల బకాయి చెల్లింపులు
- ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 12.80 కోట్ల పన్ను చెల్లింపు



నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్‌లో పన్నులు చెల్లిస్తున్న ప్రజలు

మచిలీపట్నంటౌన్: నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ రాయితీ మరో మూడు రోజుల్లో ముగియనుంది. ఈ నెల 1వ తేదీ నుంచి వడ్డీ రాయితీ అమలులోకి వచ్చింది. పలువురు పన్ను చెల్లింపుదారులు వడ్డీ మినహాయింపు ఉండటంతో పన్ను చెల్లించేందుకు ముందుకు వచ్చారు. ఈ నెల 1వ తేదీ నుంచి గురువారం వరకు 28 రోజుల్లో రూ. 1.83 కోట్ల మేర పన్ను బకాయిలు చెల్లించారు. ఇంకా మూడు రోజులే పన్ను రాయితీకి అవకాశం ఉండటంతో ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు కోరారు. వడ్డీ రాయితీ ప్రకటించక ముందు బకాయిలు చెల్లించిన వారికి వచ్చే పన్నులో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రూ. 12.80 కోట్ల మేర నగర ప్రజలు పన్నులు చెల్లించారన్నారు. పన్ను బకాయిలు ఉన్న వారు ఈ మూడు రోజుల్లో చెల్లించి వడ్డీ మాఫీ పొందాలని ఆయన కోరారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

మేకావారిపాలెం(చల్లపల్లి): రైతు కుటుంబానికి మేకావారిపాలెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. పాగోలు శివారు మేకావారిపాలెం గ్రామానికి చెందిన సొసైటీ సభ్య రైతు పాగోలు రామారావు (77) మృతి చెందారు. గురువారం రామారావు మట్టి ఖర్చుల నిమిత్తం సంఘ సభ్యుల సంక్షేమ నిధి నుంచి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని పీఏసీఎస్ సీఈఓ కోరుకొండ శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ సూపర్‌వైజర్ పెనుమూడి శ్రీనివాసరావు, రైతులు మేకా శ్రీధర్, రవ్వారపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వీరభద్రస్వామివారి పళ్లెరం మహోత్సవం

బొబ్బర్లంక(మోపిదేవి): మండలంలోని బొబ్బర్లంక గ్రామంలో శ్రీ దుర్గా సమేత విశ్వేశ్వరస్వామి వారి దేవాలయంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామివారి పళ్లెరం పట్టుట మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, వీరభద్రుడికి అభిషేకం, దీక్షాధారణ ఆనకట్టుట సాయంత్రం 5 గంటలకు వీరభద్రస్వామి పళ్లెరం పట్టు, అనంతరం జ్యోతులతో మహిళలు గ్రామోత్సవం నిర్వహించారు. పోతురాజు శిలల వద్ద కలశంతో శ్రీ చక్రం ఏర్పాటు చేసి అక్కడ భక్తి శ్రద్ధలతో జాతర ఉత్సవం నిర్వహించారు. ఈ నెల 29వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు కల్యాణోత్సవం జరగనుంది. మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధన, సాయంత్రం 4 గంటలకు స్వామివార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ, ముమ్మనేని వంశీకులు వివరించారు.



వీరభద్రస్వామి పూజల్లో భక్తులు

ఫరీద్ బాబా దర్గాకు నూతన కమిటీ



కోనేరుసెంటర్: బందరు మండలం పెద్దకరగ్రహారం గ్రామంలోని ఫరీద్ బాబా దర్గా నూతన కమిటీ ఎంపిక గురువారం జరిగింది. కొత్త కమిటీలో అధ్యక్షురాలిగా సూరపనేని ఝాన్సీలక్ష్మి, ఉపాధ్యక్షునిగా ఎండీ దావూద్, సంయుక్త కార్యదర్శిగా శొంఠి ఫరీద్, సభ్యులుగా మట్టా శ్రీనివాస్, చీలంకుర్తి ఏడుకొండలు, కట్టా ఫరీద్ బాబ్జి, హనుమకొండ సాయిబాబా, లంకా గంగాధర్, తాజ్, రాజు, గోపాలరావు, మధు, రూపేష్, సత్యం, సుబ్బారావు, బాబురావు ఎంపికయ్యారు. నూతన కమిటీని పలువురు ప్రజాప్రతినిధులు, ,గ్రామ పెద్దలు అభినందించారు.

పేదలకు అండ జగనన్నే

కృత్తివెన్ను: రాష్ట్రంలో పేదలకు అండగా సీఎం జగనన్న ఉంటున్నారని, ఆయన్ను మరోసారి సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము)అన్నారు. మండల పరిధిలోని పల్లెపాలెం, లక్ష్మీపురం పంచాయతీలలో గురువారం జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికతో కలిసి ప్రజాదీవెన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాము దంపతులకు అడుగడుగునా ప్రజలు హారతులు ఇస్తూ నీరాజనాలు పలికారు. తీర ప్రాంత గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే మరో ఆలోచన లేకుండా జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించడమే కాకుండా వారి ఆర్థికాభివృద్ధికి దోహదం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అన్నారు. ప్రజలు తమ విలువైన రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థిని బలపరచాలని కోరారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ హారిక అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం చైర్‌పర్సన్ చినగొల్లపాలెం, పోడు గ్రామాల్లో జరిగిన శుభకార్యాల్లో పాల్గొన్నారు. ప్రజాదీవెనలో ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ వెంకట్రాజు, మహిళా కన్వీనర్ ఝాన్సీ, ఎస్సీ సెల్ కన్వీనర్ జాన్‌రత్నం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాపూజీ, పల్లెపాలెం, లక్ష్మీపురం గ్రామాల సర్పంచులు పల్లాటి రాజు, పులగం సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ కృష్ణ, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పల్లెపాలెంలో జరిగిన ప్రజాదీవెనలో ఉప్పాల రాము, హారిక

తనిఖీలు ముమ్మరం చేయండి

పెడన: వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వస్తువులు, ధనం, మద్యం దొరికినా తక్షణం సమాచారం అందించాలని పెడన నియోజకవర్గ ఎన్నికల అధికారి పి.వెంకటరమణ అన్నారు. మచిలీపట్నంలోని ముడా కార్యాలయంలో గురువారం ఉదయం పెడన నియోజకవర్గంలో ఎన్నికలకు నియమించిన వివిధ కేటగిరిలకు చెందిన నోడల్ అధికారులతో వారికి సంబంధించి సబ్జెక్టులపై సమీక్షించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం విధులు ముమ్మరం చేయాలని సూచించారు. ప్రచారాలకు అభ్యర్థులు అనుమతులను తీసుకున్నది లేనిది పరిశీలించాలని, లేకపోతే అనుమతులు తీసుకునేలా చేయాలని స్పష్టం చేశారు. వాహనాల అనుమతులు పరిశీలించాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై దృష్టి సారించాలని సూచించారు. త్వరలో పీవోలు, ఏపీవోలు నియామకాలుంటాయని, వారికి శిక్షణ తరగతులు నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్వో పెడన తహసీల్దార్ పి.రాంబాబు, పెడన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రప్రసాద్, టీపీవో ఏసుబాబు, ఆయా మండలాల చెందిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్వో వెంకటరమణ

సైబర్ నేరాలపై అప్రమత్తం

నాగాయలంక: సైబర్ నేరగాళ్లపై మండలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. స్థానిక ఎస్ఐ ఎం.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో గురువారం మండలంలోని పలు కూడళ్లు, కార్యాలయాల వద్ద వివిధ నేరాలను వివరించే సైబర్ నేరాలు–జాగ్రత్తలు అనే పోస్టర్లను ప్రదర్శించారు. కృష్ణా జిల్లా పోలీస్–సైబర్ నేర విభాగం ఆధ్వర్యాన రూపొందించిన 15రకాల సైబర్ నేరాల పట్టికను పోస్టర్లలో పేర్కొన్నారు. కానిస్టేబుల్స్‌తో కలిసి ఈ పోస్టర్లను స్వయంగా నాగాయలంక ఏఎస్ఐ కె.గణేశ్ స్టిక్కరింగ్ చేశారు. ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల విషయంలో పోలీసువారి హెచ్చరికలు పాటించకపోతే ప్రజలు చిక్కుల్లో పడతారని తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

ఎస్.ఐ ఎం.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండటంతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని తెలిపారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించబోమని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డయల్ 100 నంబరును వినియోగించు కోవాలని సూచించారు.

వేములపల్లిలో షార్ట్‌సర్క్యూట్

రూ.2.50లక్షల ఆస్తినష్టం

వేములపల్లి(ఘంటసాల) : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో ఒంటి నిట్టాడి ఇల్లు దగ్ధమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఘంటసాల మండలం వేములపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మునిపల్లి ఏడుకొండలు ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో మంటలు ఇంటిని చుట్టుముట్టాయి. స్థానికులను మంటలను అదుపు చేసే ప్రయత్నించడంతోపాటు పాటు మొవ్వ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఘటనలో ఏడుకొండలకు చెందిన ఇల్లు మొత్తం కాలిబూడిద కావడంతో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలారు. ప్రమాదంలో రూ.2.50 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నేత నల్లూరి సత్యం, పాటిబండ్ల నరేష్ బాధితులను పరామర్శించారు. నిరుపేదలైన ఏడు కొండలు కుటుంబాన్ని స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



వేములపల్లిలో మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది, స్థానికులు

సీఎం జగన్‌తో సంక్షేమ పాలన

పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: రాష్ట్రంలో సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్ సీపీ బందరు ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 20వ డివిజన్ గిలకలదిండిలో గురువారం గడప గడపకు సంక్షేమం కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ తిరుమలశెట్టి వరప్రసాద్‌తో కలిసి పేర్ని కిట్టు ఇంటింటికీ వెళ్లారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే ఎక్కువ సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందించారన్నారు. అర్హతే గీటురాయిగా సంక్షేమ పథకాలను గడప వద్దకే చేర్చారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యువకుడితో మాట్లాడుతున్న పేర్ని కిట్టు చిత్రంలో కార్పొరేటర్ వరప్రసాద్

61 మందికి టీబీ పరీక్షలు

మొవ్వ: ఐసీఎంఆర్ టీబీ టీమ్ టెస్టింగ్ టీమ్ గురువారం మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కూచిపూడి, పెదపూడి, అయ్యంకి గ్రామాల్లో 61 మందికి టీబీ పరీక్షలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్‌లో టీబీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి శాంపిల్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీఎంఆర్ సైంటిస్ట్ డాక్టర్ కె. వెంకటేష్, డాక్టర్లు ఎస్. శంకర్, సైంటిస్ట్ అనూష, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంబటి వెంకటేశ్వరరావు, అడిషనల్ డీఎం అండ్ హెచ్‌వో ఎం. వేదరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

పామర్రు: జనరల్ నాలెడ్జి అండ్ సైన్సు ఒలింపియాడ్ ప్రతిభ పరీక్షల్లో ఏఎస్ఎం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఏఎస్ఎం హైస్కూల్‌లో విజేతలైన విద్యార్థులను గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఇంజినీర్స్ సిండికేట్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు నిర్వహించారన్నారు. రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో ధాత్రీ శరణ్య, శ్రీదివ్య, వర్షిణి ముగ్గురు విద్యార్థినిలు గెలుపొంది బహుమతులు, ప్రశంసా పత్రాలను పొందారన్నారు.